## 1. వేదశాస్త్రసభలు:

### a) బ్ర॥వే॥ ఉప్పులూరి గణపతిశాస్త్రిగారి 128వ జయంత్యుత్సవ సభ:

'పుంభావసరస్వతి','పద్మభూషణ' బిరుదాంకితులైన కీ॥శే॥గణపతి శాస్త్రి గారి 128వ జయంత్యుత్సవము మరియు పరిషత్తు 28వ వార్షికోత్సవ సభను పురస్కరించుకొని స్థానిక తి.తి.దే. బాలాజీభవన్ 'తిరునిలయము' నందు18.12.2016న వేదశాస్త్ర పరిషత్తు గౌరవ సలహాదారు మహామహోపాధ్యాయ డా॥ విష్ణుభట్లసుబ్రహ్మణ్య ఘనపాఠి గారి అధ్యక్షతన అత్యంత మహోన్నతముగా జరిగినది. వేదికనలంకరించిన మహామహోపాధ్యాయ బ్ర॥వే॥ విశ్వనాథ గోపాలకృష్ణశాస్త్రి గారి కీలకో పన్యాసం ఆనాటి సభకు ప్రత్యేకత చేకూర్చినది.

### iv) మహామహోపాధ్యాయ బ్ర॥వే॥విశ్వనాథ గోపాలక్రిష్ణశాస్త్రి గారి కీలకోపన్యాసము:

మనము128వ జయంత్యుత్సవ వార్షికసభ జరుపుకొనుచున్నాము. సభాధ్యక్షులు బ్ర॥వే॥ డా. సుబ్రహ్మణ్య శాస్త్రి సలక్షణ ఘనపాఠిగారు, పండితులము అందరము ఏకగ్రీవముగా ఆమోదించే విషయము: "**విద్యారణ్యులవారే తిరిగి శ్రీ గణపతిశాస్త్రిగారిగా అవతరించి అనుగ్రహించారు**".

*"యదా యదా హి ధర్మస్య గ్లానిర్భవతి భారత।*
*అభ్యుత్థానమధర్మస్య తదాత్మానం సృజామ్యహమ్॥*
*పరిత్రాణాయ సాధూనాం వినాశాయ చ దుష్కృతామ్।*
*ధర్మసంస్థాపనార్థాయ సంభవామి యుగే యుగే॥"*

ఆరకంగా భగవత్ అవతారములలో ఒకరుగా ఈకాలంలో వేదం, బ్రాహ్మణ్యము క్షీణదశకు వచ్చిన తరుణములో వేదపురుషులకు సేవచేయడం, వేదానికి తగినంత ప్రాచుర్యము కల్పించడము, వేదం అభ్యసించిన వాళ్ళకు ఉపకారము లభ్యమయ్యేటట్లు చూడటము, బ్రాహ్మణ్యము ఉద్ధరించుట ఇవి అన్నీ శ్రీగణపతిశాస్త్రిగారి అవతార కృత్యములు, దానిలో వారు పరిపూర్ణమైన విజయాన్ని సాధించారనే విషయము మనందరకు విదితమే. ఈరోజున దేశంమొత్తంమీద కేవలం తెలుగురాష్ట్రాలే కాదు, భారతదేశంలో ఉండే అన్నిరాష్ట్రాల వేదపండితు లకు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి వారి ప్రసాదము లభ్యమవుతున్నది అంటె అది శ్రీ శాస్త్రిగారి కృషి. ఆనాడు ముఖ్యమంత్రి శ్రీ మర్రి చెన్నా రెడ్డిగారు, దేవాదాయకమీషనరు శ్రీ వాసుదేవరావు గారు, తి.తి.దే. కార్య నిర్వాహణాధికారి శ్రీ పి.వి.ఆర్.కె. ప్రసాద్ గారు లాంటి మహామహులైన వ్యక్తులు ఈ వ్యవస్థను ఏర్పాటుచేశారు, అలాగే ఈ పరిషత్తు కార్యక్రమా నికి ఒక రూపకల్పన చేసినవారు మాన్యశ్రీ పమిడిఘంటం కోదండ రామయ్యగారి లాంటి పెద్దలందరు వారి ఆశయాలమేరకు వేదాభివృ ద్ధికి తోడ్పడుతున్నారు.

సభాముఖముగామనవి చేస్తున్నాను ఎవరికైనా అభిమానవిద్యఅని ఒకటి వుంటుంది, దానినే సర్వస్వముగా భావిస్తారు, మిగతావన్ని తృణప్రాయ ముగా లెక్కకడతారు కొందరు. కాని శ్రీ గణపతిశాస్త్రిగారు అలాకాదు, వస్తుతా వేదభాష్యవిద్వాంసులు,

వేదభాష్యమంటె ఎంతప్రాణమో, ఘనస్వస్తి అన్నా అదే మమకారము, కర్మకాండ ప్రధానమైన ఆహితాగ్నులు అంటె వారికి చాలా గౌరవము. వేదభాష్యానికి ఇతర వేదాంగములకు ఏనాడు భేదభావన చూపలేదు, యజ్ఞ యాగాదులలో ఉద్దండులని కూడా చాలా మంది పెద్దలు తెలిపారు వారిది పరిపూర్ణ విజ్ఞానము. వేదం, వేదార్థము దానికి తగిన షడంగాలు, మీమాంస, వేదాంతం, వ్యాకరణములో అమోఘ పాండిత్యము, శ్రౌతములో అపార పాండిత్యము, జ్యోతిష్యశాస్త్ర నిధి, ఇన్నిగుణాలు కలిగిన సౌజన్యమూర్తి, సర్వగుణములు ఒకచోట రాశీభూతమై మూర్తీభవిస్తే వారే శ్రీ గణపతి శాస్త్రిగారు. ఆయనరూపం, వాక్కు మధురం, నవనీత హృదయము, ఆయనకు వేదభాష్యము ప్రత్యేకమైన విద్యానిధి, వేదబాష్యవిద్వాంసులు, 'వేదభాష్య అభిజ్ఞ' అనే బిరుదు; అలాంటి శ్రీ శాస్త్రిగారి వేదసదస్సు సందర్భమున పరిషత్తుద్వారా వేదభాష్యానికి ప్రచారముచేయాలని తమరికి మనవి చేయుచున్నాను.

మా రోజుల్లో చిన్నతనంలో వేదభాష్యం అభ్యసించేవారు, బోధించేవారు ఒకరిద్దరు వుండేవారేమో, కాలం మార్పుచెందినది, ఎక్కడచూసినా అస్తవ్యస్తముగా వున్నదనే పరిస్థితి అనుకుంటు న్నాము, కాని కాలంలో చాలా మంచి మార్పులు వచ్చాయి. బ్ర॥వే॥ గణపతిశాస్త్రి గారు సరే వారి తరువాత బ్ర॥వే॥ కుప్పా లక్ష్మణావధానులు గారు, బ్ర॥వే॥ సన్నిధానం లక్ష్మీనారాయణ మూర్తి అవధానిగారు, బ్ర॥వే॥రెమెళ్ళ సూర్యప్రకాశ శాస్త్రి గారు

అధ్యాపకులుగా వుండేవారు. ప్రస్తుత కాలంలో మొత్తం భారత దేశంలో వేదభాష్యం బోధించాలి అంటె డా. విష్ణుభట్ల సుబ్రహ్మణ్య దీక్షిత సలక్షణ ఘనపాఠీగారే ఉన్నారు, ఆస్థాయిలో అన్నిరకాలైన సాంగోపాంగంగా వేదభాష్యం బోధించి వారిశిక్షణలో శాస్త్రపండితులను తయారుచేసే పాండితీ వైభవానికి దోహదపడే మహామహులు పాండిత్యపటిమ కలవారు చాలా అరుదు, కాని ఒక శుభ పరిమాణము పండితులలో వేదం పూర్తిచేసిన తరువాత వేదభాష్యం అభ్యసించి శ్రమ చేయాలనే ఉత్సాహము కల్పించే వ్యక్తులు చాలామంది తయారు అయారు, సుమారు 10 మంది విద్వాంసులు మనకు తెలుసు, వేదభాష్యము చదివినవారు కూడా పెక్కుమంది ఉన్నారు. ఈ సందర్భముగా శ్రీ ఉప్పులూరి గణపతిశాస్త్రి వేదశాస్త్ర పరిషత్తు కార్యవర్గమువారు వేదభాష్యానికి సంబంధించిన ఒక అధ్యాపన వ్యవస్థను మౌలికమైన సౌకర్యములతొ ఏర్పాటు చేసింది. శ్రీ దెందుకూరి నారాయణ శాస్త్రి సోమయాజిగారు మనందరికి తెలుసు వయస్సులొ చిన్నవారైనా అంతటి విద్యాప్రావీణ్యత ఎవరికిని కనపడదు. ఆయనకు కృష్ణయజుర్వేదము ఘనాంతము అధ్యయనము పూర్తిగా, కాండత్రయ శ్రౌతము వచ్చు, ఆహితాగ్ని అగ్నిష్టోమము చేసినటువంటి కర్మాధికారము కలిగిన వ్యక్తి, తర్క, వేదాంతము మాగురుదేవులు శ్రీ గోడా సుబ్రహ్మణ్య శాస్త్రిగారి దగ్గర పూర్తిగా అభ్యసించారు, ఇవేకాక వ్యాకరణలో పరిశ్రమచేశారు, ఇన్ని రకాల అర్హతలు కలిగిన యువకుడు పరిషత్తు కార్యవర్గము ప్రార్థనమేరకు

శ్రీనారాయణ శాస్త్రిగారు వేదభాష్యము బోధించుటకు సిద్ధముగా వున్నాను అనడమే గొప్ప అదృష్టము. ఆయన ద్వారా వేదభాష్య ప్రచారము చేయాలనే ఒక ఆలోచన, శ్రీ సుబ్రహ్మణ్య సలక్షణ ఘనపాఠి గారు ఇప్పుడున్న వేదభాష్య విద్యార్థులకు బోధన కొనసాగిస్తారుకాని, మునుముందు అధ్యాపకులుగా వుండుటకు మరల 5-6 సం॥ పాటు వారితో పరిశ్రమ చేయడానికి మనసు, పాండిత్యము ఉన్నప్పటికి శరీరము సహకరించక పోవచ్చు అనే ఉద్దేశ్యముతో యువకులకు ఈబాధ్యత నిర్దేశించారు. విజయవాడలో గొల్లపూడి ప్రాంతములో శ్రీ దెందుకూరి నారాయణ శాస్త్రి సోమయాజిగారి ఇంటివద్ద ఈపాఠశాల కు తగిన వ్యవస్థ ఏర్పాటు అవుతుందని ఉత్సాహవంతులైన, అర్హత, అధికారులైనటువంటి విద్యార్థులు, పూర్తిగా క్రమాంతము అధ్యయనము చేసినవారు వేదభాష్యము అభ్యసించాలనుకుంటె శ్రీ నారాయణ శాస్త్రి గారు దానికి తగినటువంటి ఉపక్రమము అంతా చెబుతారని తెలిపారు.

బ్రహ్మవిద్వరిష్ఠ పద్మభూషణ శ్రీ ఉప్పులూరి గణపతిశాస్త్రి గారు వేదం, వేదభాష్యం సర్వోత్కృష్ట వేదోక్త ధర్మంలో అంతర్లీనమైన మహాన్వితులు, ప్రాతఃస్మరణీయులు ఆ దివ్యపురుషుని సమక్షములో 1989 సం॥లో స్థాపించబడి వేదశాస్త్రపరిషత్తు వారునిర్దేశించిన మార్గమున ముఖ్యసలహా దారులు మహామహోపాధ్యాయ బ్ర॥వే॥ సన్నిధానం లక్ష్మీనారాయణ మూర్తి అవధానులు, మహామహోపాధ్యాయ బ్ర॥వే॥డా.విష్ణుభట్ల సుబ్రహ్మణ్య శాస్త్రి

సలక్షణ ఘనపాఠిగారి సలహా సూచనలమేరకు, వేదవరేణ్యుల సేవాభాగ్యముతో మూడవ దశాబ్దము చేరువలోనున్నదని విదితమే.

పరిషత్తు కార్యవర్గము వారు ఈ సంవత్సరము ప్రత్యేకమైన ఒక సత్కార్య మును సంకల్పించారు, ప్రధమముగా మన ముఖ్యసలహాదారు సభాధ్యక్షులు రాష్ట్రపతి అవార్డు గ్రహీతులు మహామహోపాధ్యాయ (1)డా. విష్ణుభట్ల సుబ్రహ్మణ్య సలక్షణ ఘనపాఠి గారికి శ్రీ సన్నిధానం లక్ష్మీ నారాయణ మూర్తిగారి స్మృత్యర్థం 'అత్తుత్తమ అధ్యాపకులు'గా, (2)వేదభవన్ వ్యవస్థాపకులు రాష్ట్రపతి అవార్డు గ్రహీత మహామహోపాధ్యాయ బ్ర॥వే॥ ఆర్. వెంకట్రామ ఘనపాఠిగారికి 'అత్యుత్తమ గురుకుల వేద పాఠశాల'కు, విశిష్ఠ సత్కారములు నిర్ణయించి యున్నారు. ఇవికాక పెద్దలు జ్ఞానవయోవృద్ధులు (1) బ్ర॥వే॥ కుడిచర్ల పాండురంగాచార్య ఘనపాఠిగారు (ఇప్పటికి వేదపరమైన ఏ సందేహము అడిగినా తృటిలో సందేహము నివృత్తిచేసె ఉత్తమమైన విద్వాంసులను) సన్మానించుకొనుట మహాభాగ్యము. మరియు వయోభారము వలన ప్రయాణించ లేకపోయిన (2) బ్ర॥వే॥ వంగల రామమూర్తి ఘనపాఠి గారికి (వారి పుత్రుడి ద్వార) (3) బ్ర॥వే॥ చిట్టి నరసింహా ఘనపాఠి గార్లకు పరిషత్తు అధ్యక్షులు న్యాయమూర్తి బ్రహ్మశ్రీ కోదండరామయ్య గారు ప్రత్యేక గౌరవసత్కారము లతో సన్మానించారు.

**మహామహోపాధ్యాయ సలక్షణఘనాపాఠి సాంగస్వాధ్యాయ భాస్కర అద్వైత వేదాంత, విద్యా ప్రవీణ, రాష్ట్రపతి పురస్కార గ్రహీత విద్యా వారధి డా॥ విష్ణుభట్ల సుబ్రహ్మణ్య శాస్త్రి ఎం.ఎ.పిహెచ్.డి.గారి సంక్షిప్త వ్యక్తిత్వ వికాసము:**

మహోన్నతమైన అదర్శం ఎన్నుకొని ఆప్రకారం జీవితాన్ని మలచుకొని సాంగస్వాధ్యాయభాస్కర వేదపఠనోన్ముఖులైన పరిపూర్ణులు, వేదార్థ అధ్యయన పిపాసకులు; ఉత్తమ గురుత్వములో వేదభాష్యము అభ్యసించి న ఎందరో శిష్యులకు వారంతటి భాష్యపరిజ్ఞాన ప్రతిభా వంతులుగా చేసి, వేదపాండిత్య పరంపరను జీవధారగా నిత్యనూతనముగా కొన సాగాలనే వజ్రసంకల్పసిద్ధులు. ఉత్కృష్టమైన శ్రీగణపతిశాస్త్రి గారి ఆశయ సిద్ధి ప్రతీకలు, వారికి ఆత్యంతహితమైన వేదభాష్యమున "అత్యుత్తమ అధ్యాప కుల గౌరవసత్కారమును" డిశంబరు 18తా॥ హైదరాబాదులో వారి అధ్యక్షతన నిర్వహించిన వేదశాస్త్రవిద్వత్సభలొ చిరు సన్మానముతో సత్కారము జరుప వలెనన్న పరిషత్తు ఆశయము నెరవేరినది. మా ఆహ్వానము మన్నించి వారు వేదపురుషుని ఆశీస్సులు పొంది పరిషత్తుకు శుభాశీర్వచనములు అనుగ్రహించి నందులకు మేము ధన్యులము.

మహామహోపాధ్యాయ డా. విష్ణుభట్ల సుబ్రహ్మణ్య సలక్షణ ఘనాపాఠిగారు విజయవాడ పట్టణములొ వైదిక శాస్త్రీయ సాంప్రదాయ కుటుంబములో శ్రీమతి పేరమ్మగారు బ్ర॥వే॥ వేంకటేశ్వర అవధాని గార్లకు 05.01.1941న జన్మించారు. పిన్నవయసులోనె

కృష్ణయజుర్వేద క్రమాంతము వారి తండ్రిగారి వద్ద; ఉన్నత విద్యను కావ్య, నాటక అలంకార శాస్త్రములు - పినతండ్రి గారు బ్ర॥వే॥ శ్రీరామమూర్తి శాస్త్రి గారు; బ్ర॥వే॥గుళ్లపల్లి వెంకట నారాయణ ఘనపాఠీ గారు - కృషయజుర్ ఘనాంతము; బ్ర॥వే॥ ఇ.రామస్వామి శర్మ గారు, కంచి కామకోటి పీఠ ఆస్థానవిద్వాంసులు - సలక్షణ ఘనాంతము; బ్ర॥వే॥ మండలిక వేంకటశాస్త్రి గారు మరియు బ్ర॥వే॥ రాణి నరసింహ శాస్త్రి గారు - అద్వైతవేదాంతం, తర్క (శాస్త్రము); షడంగ విద్యారణ్యభాష్యము: బ్ర॥వే॥ పరిమి విశ్వనాథశాస్త్రి గారు - వ్యాకరణము; బ్ర॥వే॥ లంకా వేంకట రామ శాస్త్రి సోమయాజులు - శ్రౌతప్రయోగము; బ్ర॥వే॥ సన్నిధానం లక్ష్మీ నారాయణ మూర్తిలవంటి సుప్రసిద్ధ ప్రఖ్యాత గురువుల వద్ద మీమాంసా, కృష్ణయుజుర్వేద విద్యారణ్య భాష్యము, యధాక్రమముగా అభ్యసించారు.

## పట్టభద్రులు - యోగ్యతాపత్రములు:

## కృష్ణయుజుర్వేద క్రమ, ఘన (1957-1961)

- కృష్ణామండల వేద విద్వత్ప్రవర్ధక సభ, విజయవాడ
- కౌతా పూర్ణానంద వేదసభ, విజయవాడ
- కౌతా స్వధర్మ స్వరాజ్య సంఘీయ వేదసభ, విజయవాడ
- వేదశాస్త్ర పరిషత్, రాజమహేంద్రవరము
- సాంగవేద విద్యాలయము, వారణాసి

## సలక్షణఘన - 1970

- సలక్షణఘనాపాఠి - శ్రీ కామకోటి పీఠాధీశ్వర చాతుర్మాస్య వేదశాస్త్ర
  పాండిత్య పరిశోధన, సలక్షణ ఘనాంతా పరిశీలన, శ్రీకాళహస్తి.

## అద్వైత వేదాంత శాస్త్రము – 1976

అద్వైతవేదాంతవిద్యాప్రవీణ – ఆంధ్రవిశ్వవిద్యాలయము.

## ఎం.ఎ పోస్ట్‌గ్రాడ్యుయేట్ దర్శన శాస్త్రం – 1989

- ఆంధ్రా విశ్వవిద్యాలయము.

## విద్యావారధి పి.హెచ్.డి (డాక్టరేట్) – 1992

- 18ఉపనిషత్తులలో అద్వైత సిద్ధాంతము ప్రకారం దేవుడు పూజలు అంశంపై సిద్ధాంత ప్రతిపాదన ద్వారా రాష్ట్రీయ సంస్కృతీ సమస్థానము, మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వశాఖ, న్యూఢిల్లీ.

## సాంగస్వాధ్యాయభాస్కర – 1997

- వేదభాష్య విద్వాంసులు కౌతాస్వధర్మ స్వరాజ్య సంఘం, విజయవాడ

## పరీక్షాధికారి – సంస్థలు 1975 నుంచి

- కౌతాపూర్ణానంద వేదసభ, విజయవాడ
- కృష్ణామండల వేద విద్వత్‌ప్రవర్ధక సభ, విజయవాడ
- వేదశాస్త్ర పరిషత్, రాజమహేంద్రవరము
- మహర్షి సందీపిని వేద విద్యా ప్రతిష్ఠాన, ఉజ్జయిని
- వేదశాస్త్రాగమన విద్వత్‌సదస్, తిరుమల

## గౌరవపురస్కారములు – 1975 నుంచి

- ‘సలక్షణఘనపాఠీ’ – 1975
- ‘వేదవేదాంగ’–గురు గంగేశ్వరానందజి ప్రతిష్ఠాన, నాసిక్, మహారాష్ట– 1993
- ‘వేదప్రసక్తి’– భారతీయ విద్యాభవన్, బెంగుళూరు – 1998

❖ 'ఆస్థానవిద్వాన్'- శ్రీ గణపతిసచ్చిదానందస్వామీజీ, మైసూర్ - 2002

❖ 'విద్యారణ్యభాష్య'- శ్రీ జయేంద్రసరస్వతిస్వామిజి -2003

❖ 'ఉత్తమ సంస్కృతపండిట్'- పొట్టి శ్రీరాములు తెలుగువిశ్వవిద్యాలయము - 2007

❖ 'పండితరత్న' - శ్రీమత్ అగ్నిహోత్రి వేదభాష్య విద్వత్సభ -2008

❖ 'వేదనిధి' - అవధూత దత్తపీఠం, మైసూర్ - 2008

❖ 'అద్వైత వేద రక్షామణి'-శ్రీ కంచికామకోటి పీఠము - 2010

❖ 'ఆర్ష విజ్ఞాన నిధి' - ఆదర్శ విజ్ఞాన పరిషత్ - 2010

❖ 'మహామహోపాధ్యాయ' - రాష్ట్రీయ సంస్కృత విద్యా పీఠం - 2010

❖ 'రాష్ట్రపతి పురస్కారము' - 2011

## అధ్యాపనము - శిక్షణ:

❖ శ్రీ విష్ణుభట్ల లక్ష్మీనారాయణ ఘనాపాఠీ, కృష్ణయజుర్వేద ఘనాంతము

## యజుర్వేద సలక్షణ ఘనాపాఠి:

❖ శ్రీ హరి సీతారామమూర్తి ఘనాపాఠి

❖ శ్రీ గండ్లూరి విశాల దత్త ఘనాపాఠి

## కృష్ణయజుర్వేద విద్యారణ్యభాష్యము:

❖ శ్రీ గుళ్లపల్లి దత్తాత్రేయ ఘనాపాఠి

❖ శ్రీ విష్ణుభట్ల నాగ శంకర లక్ష్మీనారాయణ ఘనాపాఠి

❖ శ్రీ మార్తి సత్యనారాయణ శర్మ
❖ శ్రీ వి. శ్రీరామ సలక్షణ ఘనాపాఠి
❖ శ్రీ హరి సీతారామ సలక్షణ ఘనాపాఠి

## వేదశాస్త్ర వాఙ్మయప్రచురణలు:

❖ వాజిపేయము – విద్యారణ్యభాష్య వివరణ
❖ త్రిపుర విలాసము – మంత్ర, వేదాంత శాస్త్ర వివరణ
❖ శతాధిక వ్యాస రచ అయిత
❖ కౌండిన్య శిక్షా – ఘనామృత వ్యాఖ్యానము–వివరణ

## విస్తరణ – వేదాంతము:

వివిధ స్వచ్ఛంద సంస్థలలో మరియు ప్రసారభారతి, దూరదర్శన ద్వారా తత్వశాస్త్రము, శ్రీరామాయణం, శ్రీభగవద్గీత అంశాల పై విస్తృతంగా ప్రసంగాలు. శారదా కళాశాల విజయవాడలో సంస్కృత ప్రధానోపాధ్యాయు లుగా 1999 పదవి విరమణ.

## ప్రస్థుత హోదా:

- కృష్ణయజుర్వేద విద్యారణ్యభాష్య అధ్యాపకులుగా వేదభవన్ సికిందరాబాదు.
- వేదకార్యనిర్వాహక కమిటి సభ్యులు తిరుమల తిరుపతి దేవస్థానము.
- శ్రీఉప్పులూరి గణపతిశాస్త్రి వేదశాస్త్ర పరిషత్ ముఖ్యసలహా దారులు, వేదవిద్వత్ సభలకు సమావేశాలకు అధ్యక్షులు.

**మహామహోపాధ్యాయ బ్ర॥వే॥ ఆర్. వెంకట్రామ సలక్షణ ఘనపాఠిగారి ఆధ్వర్యమున స్థాపింపబడిన శ్రీ శంకరగురుకుల పాఠశాల ఆకృతి:**

మహోన్నతమైన అదర్శం ఎన్నుకొని ఆప్రకారం జీవితాన్ని మలచుకొని వేదపఠనోన్ముఖులైన పరిపూర్ణులు, వేదాధ్యయన పిపాసకులు, వేదభవన్ వ్యవస్థాపకలుగా వారి నేతృత్వములో గురుకుల వేదపాఠశాలో వేదాధ్యయనమునకు అనేకమందికి అవకాశము కల్పించి ప్రతిభా వంతమైన వేదశాస్త్రపండితుల పరంపరను జీవధారగా నిత్యనూతనముగా కొనసాగాలనే వజ్రసంకల్పసిద్ధులు.“అత్యున్నత గురుకుల వేదపాఠశాల గౌరవ సత్కారమును” డిశంబరు18తా॥ హైదరాబాదులో జరిగే వేదశాస్త్ర విద్వత్సభలొ చిరుసన్మానముతో సత్కారము జరుపవలెనన్న పరిషత్తు ఆశయము నెరవేరినది.

శ్రీ శంకరగురుకుల పాఠశాల భాష్యరత్న శ్రీ ఆర్.వెంకట్రామ సలక్షణ ఘనపాఠి గారి సంకల్పసిద్ధి, పరమాచార్య శ్రీ కంచి కామకోఠి పీఠం వారి అనుగ్రహముతో సాంప్రదాయ సిద్ధమైన వ్యవస్థను నెలకొల్పి గురుకుల పురోభి వృద్ధి కొరకు మహాస్వామి ప్రోత్సాహముతో 1992 సం॥ భారత ట్రస్టుల చట్టంక్రింద నమోదు చేయబడినది. అధికారిక చిరునామా; వేదభవన్, చంద్రగిరి కాలని, నెరేడ్‌మెట్, సికిందరాబాదు – 500 056.

## ట్రస్టు – లక్ష్యాలు, ధ్యేయాలు :

- వైదికమైన విజ్ఞానశాస్త్రము సాంప్రదాయ గురుకులపద్ధతిన శాస్త్రాలలో మరియు ఇతర సంబంధితమైన విషయాలు, సమావేశాలు, ప్రచురణ గ్రంధాలు క్రోడీకరించి, ఔన్నత్యము ఆధునీకరించుటకు రోజువారి తరగతులు నిర్వహించడము.

## అధ్యయన కోర్సులు విద్యార్థుల ప్రవేశమునకు బోధనా పద్ధతి:

ఋగ్వేదం, కృష్ణయజుర్వేదంలో సూచించిన సలక్షణము ప్రస్తుతము నేర్చుకొన డము ప్రారంభించారు.ఉపనయనము తర్వాత 8-9సం॥ లేత వయసులో వేద పాఠ్యప్రణాళికను విద్యార్థులు ప్రారంభిస్తారు.

వేదాలు వినికిడి పునరావృత్త స్మృతికి పాల్పడే, కేవలం నోటితో వల్లెవేయిస్తూ పూరాతన గురుకుల పద్ధతి ప్రకారము బోధిస్తారు. ఖచ్చితమైన శృతి, స్వర కూర్పు చాలా ప్రధానమైనవి, మరి ఏ ఇతర వ్యత్యాసమువున్నా పాఠం అర్థం మారుతుంది. అందువల్ల కేవలం ఉపాధ్యాయుడు, విద్యార్థి ఒకే స్థావరమున నివసిస్తూన్నారు. వేదపారాయణ సాధనాభ్యాసము గురుకుల విధముననే సాధ్యము.

మార్గదర్శక నిర్వాహకసంఘమున గురుకులము ప్రారంభమై పరమాచార్య ఆదేశమున 1984 న ముగ్గురు విద్యార్థులతో నిర్వహించి, నియమ నిబంధల ప్రకారము వేదపాఠశాల దినదినాభివృద్ధితో 120మంది విద్యార్థులకు ఋగ్వేదం, యజుర్వేదం మరియు వేదభాష్యం, ప్రముఖులైన వేదాధ్యపకుల భోదనపరంపర కొనసాగుచున్నది.

**వేదవిభాగములు:** క్రమాంతము-53, ఘనాంతము-60, సంహిత మరియు స్మార్త-5 విద్యార్థులు విజయవంతముగా పూర్తిచేశారు. వెంట్రామఘనపాఠి గారి శిష్యులు ప్రతి సంవత్సరము ఛారిటబుల్ట్రస్ట్ నిర్వహించెడి పోటిల్లో పాల్గొనడమే కాకుండా, కంచి కామకోటి, శృంగేరి శారదా పీఠం, దత్త పీఠం, మరియు రాజమండ్రి వద్ద ఇతరవేదసభలకు, విజయవాడ వంటి అన్ని ప్రముఖ సంస్థల పరీక్షలలో ఉత్తీర్ణులే కాకుండా వరుసగా మూడవ సంవత్సరము దేశంలో ఉత్తమ వేదపాఠశాల బహుమతి గెలుచుకున్నది. మహర్షి సాందీపని రాష్ట్రీయ వేదవిద్యా ప్రతిష్ఠాన, ఉజ్జయినీ; తిరుమల తిరుపతి దేవస్థానం తిరుపతి గుర్తింపు లభించినది.

మహాసభకు వేంచేసిన వేదపండితులకు సన్మానములు గావించి నూతన వస్త్రములతో సత్కరించారు. చివరిగా వేదమూర్తుల ఆశీర్వచనముతో సభ వైభవోపేతముగా జరిగనదని వారి ప్రసంగ తరంగాలతో పాటు సభ ఉత్తరాభివృద్ధిరస్తు అనే పూర్ణ ఆశీర్వచనములతో ముగించారు.